# పిచ్చి


—చావా శివకోటి

"ఎ.ఎస్.పి. రాజుగారు మీకు స్నేహితులట గదా! నాకు వారితో అయ్యేపని ఒకటుంది. కొంచెం చేయించి పెట్టకూడదూ? నన్ను రక్షించినవాడ వవుతావు" అన్నాడు వెంకట్.

"స్నేహితుడేం ఖర్మ. డిగ్రీ మూడేళ్ళూ రూం మేటు కూడా. మనంగా వెళ్ళాక సాధ్యమైనంత మేరలో 'నో' అనే మాట రానీడు. అసలు నీ ప్రోబ్లం ఏమిటి?" అనడిగాడు రామానుజులు.

నంజప్ప హోటల్‌లో భోంచేసి వస్తుండగా జరిగిన సంభాషణిది. వెంకట్ - రామానుజాలూ స్నేహితులు. కులాలు వేరైనా ఆప్యాయంగా వుంటారు.

"నాకు పెండ్లయి పదకొండు సంవత్సరాలు గడిచినాయి. ఈ విషయం నీకూ తెల్సు కదా!" అనడంతో—



"ఆ! తెల్సు- నా వివాహం అయి తొమ్మిదో నెల, అదే తారీఖున కదూ నీ పెళ్ళి జరిగింది" అన్నాడు ఉత్సాహంగా రామానుజులు.

"నాకు మూడు సంవత్సరాలకే - ముగ్గురు సంతానం కలిగారు. మూడో కానుపప్పుడు పిల్లలు కల్గకుండా ఆపరేషను కూడా చేయించాను. ఆ తరువాత మంచీ కొంచెం నలతగా వుంటుండేది. నాల్గు నెలలు తిరిగాక- తనలో తాను మాట్లాడు కోవడం మొదలయింది. ఈ లోపు నెల రోజులు న్యుమోనియాలాగా జ్వరం వచ్చింది. నయ మయింది. అయితే బాగా బలహీన పడింది శారీర కంగా. ఆ తరువాత పరధ్యానం మొదలయింది. కొంచెం చెవుడు కూడా వచ్చింది. ఓ ఏడాది గడిచేప్పటికి పిచ్చి చూపులు ప్రారంభమైనాయి. అది ముదిరి పిల్లలను అనవసరంగా కొట్టడం - వంటవండి పారేయడం_గుడి అరుగుపైనో - ఊరి చివర వున్న చెరువు వద్దకో - తలుపులు బార్లా తీసుకెళ్ళిపోయి అక్కడ కూర్చోవడం - ఎవరు కనిపించినా కోపంగానో- నవ్వుతూనో చూడడం మొదలయింది. ఈ పరిణామానికి భయపడి వైద్యు లను సంప్రతించాను. వారేవో మందులు వ్రాసి చ్చారు. వాడాను. అయినా తగ్గలేదు. పిచ్చిగా పరి ణామం చెందింది. కారణం ఎంత ఆలోచించినా అర్థమవలేదు. ఆవిడతోను శతపోరాను - ఏమీ చెప్పలేకపోయింది. ఈ మధ్య మా వదిన స్నానం చేస్తుంటే రోకలి బండతో తలపై ఒక్కటి వేసింది. తల పగిలింది. పెద్ద గాయమయింది. మా అన్న య్యను ఇంట్లోకి రాకుండా రాళ్ళు రువ్వుతూ తరిమి వేసింది. ఇహ నా సంగతి - నా పిల్లల సంగతి సరేసరి. నరకం - అదే ప్రత్యక్ష నరకం చూస్తున్నాం రోజూ. దినదినగండంగా వుంది నా బ్రతుకు. ఇంతెందుకు - రెండు నెలల నుంచీ - నేను నంజప్ప హోటల్‌లో ఎందుకుంటున్నాననుకున్నావు? ఇల్లూ, సంసారం ఇక్కడే వుంచుకొని_"అని ఆగాడు.

"అరె! అలాగా?" అన్నట్లు చూశాడు రామా నుజులు.

"నిన్న - మా పిల్లను బలవంతంగా కూర్చోబెట్టి అన్నం పెట్టి - సగంలో పళ్ళెం ఎత్తి నెత్తిన కొట్టి - నవ్వుతూ బయటికెళ్ళిపోయింది. ఇక నేను ఈ బాధ భరించలేను. నా పిల్లల్నయినా కనీసం దాని బారి నుంచి తప్పించాలి గదా! కనుక వెంటనే దాన్ని పిచ్చాసుపత్రిలో చేర్పించాలి. అందుకని నీ ఉపాయం అవసరం. నేనుగా ప్రైవేటుగా పిచ్చి ఆసుపత్రిలో చేర్చి అందుకు తగ్గ ఖర్చును భరించలేను. నా ఆర్థిక స్థితి అంత ఖర్చును బేర్ చేయలేదు. పిచ్చిదాని కోసం బంగారం లాంటి పిల్లల కోసం దాచిన పైకం ఖర్చు చేయను. వారి భవిష్యత్తు పాడు చేయను. కనుక ప్రభుత్వ మెంటల్ ఆస్పత్రిలో చేర్చాలి. అంటే మేజిస్ట్రేట్ అందుకు పర్మిషన్ ఇవ్వాలి. కనుక ఎ.ఎస్.పి.గారితో ఈ పని పూర్తి చేయించి పెట్టాలి!" అన్నాడు జాలిగా చూస్తూ.

"నిజంగా చాలా బాధనేసింది స్నేహితుని స్థితికి. నాకు ఈ లింకేమిటో అర్థం కాలేదు. అందుకే "అంటే?" అనడిగాడు.

"చెపుతాను - ఫలానా పిచ్చానిడ వల్ల ఫలానా వాడలోని మామూలు మనుషులకు ప్రమాదం కల్గు తుందనే అనుమానం వున్నట్లూ- పిల్లలూ - వృద్ధులూ భయపడుతున్నట్లూ- ఫ్రీగా తిరగలేక పోతున్నట్లు - కనుక ఆ వాడ క్షేమం దృష్ట్యా ఆ పిచ్చిదాన్ని మెంటల్ ఆస్పత్రిలో వేయాలని_పోలీసులు F.I.R. రాసి మెజి స్ట్రేట్ ముందు పెడితే ఆయన పరిస్థితి చూసి వెంటనే పిచ్చాస్పత్రిలో చేర్చుకొమ్మని ఆదేశిస్తాడు. దాంతో మన పని పూర్తవుతుంది. నా నరకయాతనా ఆగిపోతుంది" అన్నాడు.

"దానిదేముంది. అలాగే చేద్దాం. నేను రేపు వెళ్ళి కలిసి విషయం చెపుతాను. ఆపైన ఆయన ఎలా అంటే అలా ఫాలో అవుదాం" అన్నాడు రామానుజులు.

"అంతా నీ చేతుల్లోనే వుంది. ఏం చేస్తావో ఏమో?" అన్నాడు వెంకట్ రెండు చేతులూ ఎత్తి నమస్కారం చేస్తూ.

"అట్టాగే" అంటూ ఎవరిళ్ళకు వారెళ్ళిపోయారు.

* * *

రామానుజులు కలుస్తూనే "వెంకట్! నీ పని పూర్తయినట్టే. నేను మాటాడి వచ్చాను వివరంగా" అన్నాడు.

"ఎలా?"

"మీ ఆవిడ పేరూ - వివరాలూ ఇచ్చాను రాజుకు. ఆయన స్నేహితుడేనట మెజిస్ట్రేట్. ఆ పేరుతో F.I.R. కట్టించి కోర్టుకు పంపారు ఎస్.ఐ.ని. ఎ.ఎస్.పి.గారు చెప్పి పంపారు గనుక DIC చేశారట. రేపు పిచ్చాసుపత్రిలో చేర్పించవచ్చునట. ఈవిడను కోర్టులో హాజరు పరచాల్సిన అవసరం కూడా లేదట. నేను జైలుకు వ్రాస్తాను, తీసుకెళ్ళి జాయిన్ చేయమని సబ్ ఇన్‌స్పెక్టరుతో చెప్పి పంపారట. అందుకే నీ కోసం హడావుడిగా పరుగెత్తుకొని వస్తున్నాను" అని గుక్క తిప్పుకొనకుండా చెప్పాడు రామానుజం.

"మంచిది" అని సంతోషంగా వెనక్కు తిరిగాడు వెంకట్.

తెల్లవారింది.

వెంకట్ భార్యకు - మత్తు ఇప్పించి ఆటోలో తీసుకెళ్ళాడు. మెజిస్ట్రేటు ఆవిడను చూడకుండానే ఆర్డరు వేశాడు.

ఆసుపత్రి సూపరింటెండెంట్ మెజిస్ట్రేట్ ఆర్డరు

ప్రకారం జాయిన్ చేసుకున్నాడు.

వెంకట్ చాలా సంతోషంగా బరువుదించుకున్న ట్టుగా ఇంటికి తిరిగి వచ్చాడు.

* * *

వెంకట్ భార్య నాగలక్ష్మికి మత్తు వదిలేసరికి నాలుగు గంటలు పట్టింది. మత్తు పూర్తిగా దిగిపోతుండగానే పిచ్చి ఆస్పత్రిలో వున్నట్టుగా అర్థమైంది. "నన్ను ఇక్కడెందుకు చేర్పించారు? నేను పిచ్చిదాన్ని కాదు. నన్ను వొదిలేయండి. నేను పిచ్చిదాన్ని కాదు. నాకు పిచ్చి లేదు" అని అరవసాగింది.

మామూలు పిచ్చి. దనుకుని గట్టిగా పట్టుకున్నారు మేల్ నర్సులు.

డాక్టర్ వచ్చాడు కళ్ళజోడు సవరించుకుంటూ.

వస్తున్న డాక్టర్ని చూసి "డాక్టరుగారూ నాకు పిచ్చి లేదు. ఇదేదో మోసం జరిగింది. నన్నొదిలేయండి. నా పిల్లలు నేను లేంది బ్రతకలేరు. ఆ త్రాష్టుడు వాళ్ళనెవ్వరికో అమ్మేసుకొని జల్సా చేస్తాడు. నన్ను వదిలేయండి. పిచ్చిదాన్ని కాదు డాక్టరుగారూ" అని నెత్తీనోరూ బాదుకుంది గింజుకుంటూ.

నాగలక్ష్మి రికార్డు చూసి మెజిస్ట్రేట్ ఆర్డరు చూసి పెదవి విరచి 'ఇదొక రకం పిచ్చి కావచ్చు' అనుకుని కళ్ళజోడులోంచి వంకరగా మరోమారు చూసి, "షాక్ ట్రీట్‌మెంటు వార్డుకు తీసుకురండి" అంటూ వెడి వాడు.

"డాక్టర్! డాక్టర్ నన్ను వదిలేయండి. నా పిల్లల్ని అనాథల్ని చేయద్దు" అని అరుస్తున్నా బలవంతంగా తీసుకెళ్ళి తలకు కరెంటు పాసింగ్ సెట్‌లాంటిది తగిలించి ట్రీట్‌మెంటు మొదలెట్టాడు.

ఈ పరిణామం - ద్వారా, వచ్చిరాగానే అక్కడి వాతావరణం నాగలక్ష్మిని అతి త్వరలో నిజం పిచ్చి దాన్నిగా చేసింది.

ఇప్పుడా కేకలూ లేవు.

పిల్లలపై ధ్యాసా లేదు.

"రామానుజాలూ! ఈ ఏడో తేదీన నా పెళ్ళికి తప్పక రావాలి" అన్నాడు వెంకట్ శుభలేఖ చేతికిస్తూ. మనిషి ఉత్సాహంగా కనిపించాడు.

"నీ భార్య సంగతెలా వుందో చూసొచ్చావా?" అనడిగాడు రామానుజం, పెండ్లి కార్డు చేతులోనికి తీసుకుని చూస్తూ.

"ఈ మధ్య వెళ్ళాను. ఇక నయం కాదన్నారు. ఆమాట విన్నాక మా అమ్మా నాన్న - నా పెళ్ళికి తొందర పెట్టారు.

"నా కంతగా ఇష్టం లేకపోయినా వాళ్ళ కోసం ఒప్పుకోవాల్సి వచ్చింది" అన్నాడు వెళ్ళేందుకు తొందర పడుతూ.

వాడితో కాపురం చేసి పిల్లల్ని కన్న భార్యపై కించిత్ జాలికానీ, సానుభూతి కానీ వాడిలో కనిపించకపోవడం చాలా ఆశ్చర్యమనిపించింది రామానుజానికి. పైగా 'పీడా వదిలింది' అన్న ఉత్సాహంతో కనిపించాడు.

వెంకట్ పరిస్థితి అర్థమయ్యాక మనస్సంతా సిండి నట్టుగా అయింది.

ఏదో తప్పు చేశాననే భావన స్పష్టంగా రూపుదిద్దుకుంది.

అసలు నాగలక్ష్మికి పిచ్చి వుందా?

వుంటే మత్తు ఇప్పించి ఎందుకు తీసుకొచ్చాడు?

విషయం ఎంతవరకూ వాస్తవమో తెలుసుకోకుండా చేయాల్సిన పనేనా ఇది? తొందరపడి ఎందుకు చేసినట్టు?

నాగలక్ష్మిని అక్కడ చేర్పించాకనే పిచ్చి ఎక్కిందేమో?

ఈ వెంకట్‌గాడు జాలి గొలిపేలా మాటాడి మోసం చేసాడేమో? ఒకవేళ ఇదే నిజమయితే...

నాగలక్ష్మికి నేను చేసిన అపకారం ఎంత ఘోరమైంది?

తెలిసి చేసినా - అర్థంగాక చేసినా తప్పు తప్పేగదా!

తత్ఫలితమే గదా ఆవిడ నిజం పిచ్చిదవడానికి కారణం?

ఇలాంటి ఆలోచనలతో మెదడంతా మొద్దుబారింది. కళ్ళు చెమర్చినాయి.

వెంకట్ పెళ్ళి జరిగింది.

నాగలక్ష్మి వల్ల కల్గిన సంతానాన్ని నిజంగానే అమ్మేసుకున్నాడు.

ఎక్కువ కాలం తీసుకోనకుండానే నాగలక్ష్మి పోయింది. ఆవిడ పేరున వున్న ఆస్తికి వారసుడయ్యాడు కూడా.

●

అస్సాం స్టేట్ లాటరీస్ సమర్పించు అపూర్వ కానుక!

కాజీరంగా

మొదటి బహుమతి:

సూపర్ బంపర్

రూ. 1 కోటి

రూ. 5 కోట్లు పైగా గెలవండి!

అస్సాం ప్రభుత్వం ద్వారా గెలుపొందినవారందరికీ బహుమతుల చెల్లింపు గ్యారంటీ!

డ్రా తేది 25-9-90

టిక్కెట్ రూ. 10/-

ఏజంట్ కమీషన్ 20%

అన్ని ప్రోత్సాహాలతో కలిపి

| శ్రేణి | బహుమతుల సంఖ్య | విజేతలు | ఏజంట్లు | విక్రేతలు |
|---|---|---|---|---|
| 1వ | 1 | 1 కోటి | 200000/- | 200000/- |
| 2వ | 1 | 50 లక్షలు | 100000/- | 100000/- |
| 3వ | 1 | 20 లక్షలు | 75000/- | 75000/- |
| 4వ | 7 | 10 లక్షలు | 25000/- | 25000/- |
| 5వ | 10 | 100000/- | 3000/- | 3000/- |
| 6వ | 10 | 50000/- | 2000/- | 2000/- |
| 7వ | 100 | 20000/- | 1000/- | 1000/- |
| 8వ | 100 | 5000/- | 500/- | 500/- |
| 9వ | 1000 | 500/- | 200/- | 200/- |
| 10వ | 1000 | 200/- | 100/- | 100/- |
| 11వ | 10000 | 100/- | 50/- | 50/- |
| 12వ | 10000 | 50/- | 20/- | 20/- |
| 13వ | 100000 | 20/- | 10/- | 10/- |
| 14వ | 100000 | 10/- | 10/- | 10/- |

కూపన్ స్కీమ్

| శ్రేణి | | బహుమతుల సంఖ్య | విజేతలు |
|---|---|---|---|
| 1వ | x | 1 | 3,00,000/- |
| 2వ | x | 9 | 5,000/- |
| 3వ | x | 90 | 1,000/- |
| 4వ | x | 900 | 250/- |
| 5వ | x | 9000 | 150/- |
| 6వ | x | 90000 | 100/- |

ప్రత్యేక కూపన్‌పై రూ. 100/- గ్యారంటీ!!

100 టిక్కెట్ల బ్లాకుపై ఒక కూపన్ ఉచితం!

టిక్కెట్లు కావలసినవారు ఈ క్రింది అడ్రసుకు M.O. లేదా D.D. పంపండి.

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్య స్టాకిస్టులు: భాగ్యలక్ష్మి లాటరీ ఏజన్సీ R.T.C. బస్ డిపో ఎదుట, ఏలూరురోడ్, విజయవాడ-2.

సౌత్ ఇండియా మార్కెట్ స్టాకిస్టు: మంగళ్ ఏజన్సీ, 167, 19వ మెయిన్ 50ft రోడ్, [illegible], బనశంకరి, బెంగుళూరు.